ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి మాతృ వియోగం

- ముగిసిన అంత్యక్రియలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తల్లి అలుగుబెల్లి భాగ్యమ్మ గురువారం తెల్లవారుజామున నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం చర్లగూడెంలోని ఆమె నివాసంలో మృతి చెందారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భాగ్యమ్మకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పెద్దకుమారుడు. ఆమె భౌతిక కాయానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎస్ వీరయ్య, డిజి నర్సింహారావు, టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు జంగయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, నాగమణి, విఒటిటి సంపాదకులు మాణిక్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. వీరి వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, టిఎస్‌యుటిఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ఉన్నారు. చర్లగూడెంలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

మిట్టల్‌పై ఉన్న ప్రేమ 'విశాఖ' పై లేదేం?

- ముఖ్యమంత్రి వైఖరిపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు గనులు కేటాయించాలని ప్రధాని మోడీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యాన విశాఖ జగదాంబ జంక్షన్‌లో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ.. ప్రధాని మోడీతో పాటు ఆర్థిక, స్టీల్, రైల్వే మంత్రులను చంద్రబాబునాయుడు కలిసి రాష్ట్రాభివృద్ధికి సంబంధించి అనేక ప్రాజెక్టులు, సమస్యలు, నిధులపై చర్చించారని, ఈ చర్చల్లో ప్రధానితో ప్రత్యేకంగా మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు తక్షణం ముడి ఇనుప గనులు కేటాయించాలని, అన్ని అనుమతులూ మంజూరు చేయాలని కోరారని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్య పరిష్కారంపై మాట్లాడకపోవడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు దాటినా నేటికీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ముడి ఇనుప గనుల కేటాయింపు, సెయిల్‌లో విలీనం, రూ.18 వేల కోట్లు ప్యాకేజీ సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్యను పరిష్కరించకుండా మిట్టల్ ప్లాంట్‌కు దాసోహమవటం సిగ్గుచేటు అని అన్నారు. మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భూమి కేటాయింపు, జిఎస్‌టి మినహాయింపు, విద్యుత్ రాయితీ, పెట్టుబడి సాయం, భూ బదలాయింపు, ఫీజుల మినహాయింపు, మంచినీరు, రోడ్లు, రైల్వే లైన్లు తదితర సదుపాయాలన్నీ కల్పించడానికి సిద్ధమైందని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఎటువంటి పన్నులూ, విద్యుత్ రాయితీలూ కల్పించకుండా, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని ఆరునెలలైనా నెరవేర్చకపోవటం వెనుక విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతోందన్నారు. ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిని దెబ్బతీయటానికి ప్రయత్నిస్తోందని, కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని, ఫ్లైర్ సేఫ్టీ సర్వీస్ విభాగంతో పాటు అనేక విభాగాలను ప్రయివేట్‌పరం చేసే చర్యలకు తెగబడుతోందని విమర్శించారు. ఈ చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు.

విశాఖ జగదాంబ జంక్షన్‌లో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

విశాఖ స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ భవనం వద్ద ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న అయోధ్యరామ్

కార్మికులకు తక్షణం వేతనాలు చెల్లించాలి

- ఉక్కు పరిపాలన భవనం ఎదుట ధర్నా

ప్రజాశక్తి -ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు తక్షణం వేతనం చెల్లించాలని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యాన ఉక్కు ప్రధాన పరిపాలనా భవనం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయోధ్యరామ్ మాట్లాడుతూ ప్రధాని మోడీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి భూ సేకరణ చేయని ప్రయివేట్ స్టీల్‌ప్లాంట్‌కు ముడి ఖనిజం కావాలని ప్రశ్నించడం హాస్యాస్పదమని తీవ్రంగా విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడతామని ప్రకటనలతోనే కాలం గడుపుతున్నారని, ఆచరణలో ఒక్క అడుగైనా ముందుకు పడలేదని పేర్కొన్నారు. గత నెల ఇచ్చిన టార్గెట్ మేరకు కార్మికులు కష్టించి ఉత్పత్తిని సాధించారని, ఈ నెల కూడా అది సాధిస్తున్న కార్మికులను పస్తులుపెట్టి జిఎస్‌టి రూపంలో రూ.380 కోట్లను ప్రభుత్వం ముక్కు పిండి తీసుకుంటోందని తెలిపారు. కార్మికుల వేతనాలే పెట్టుబడిగా ప్రభుత్వం, యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని, తక్షణం కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాల వైఖరిని ప్రశ్నించాల్సిన స్థానిక ప్రజా ప్రతినిధులు మౌనం వహించడం కార్మికుల దౌర్భాగ్యమని, ప్రజా ప్రతినిధులు మౌనం వీడి కార్మికులను రక్షించాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ దగ్గర ఉన్న భూములను స్టీల్‌ప్లాంట్‌కు బదలాయిస్తే తన సొంత కాళ్లపై నిలబడి లాభాలు ఆర్జిస్తుందని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడటమంటే సెయిల్‌లో విలీనం చేసి, సొంత గనులను కేటాయించడమే సరైన మార్గమని, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించి తగిన నిర్ణయాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, టివికె రాజు, డిఎస్‌ఆర్‌సి మూర్తి, మరిడయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరామచంద్రమూర్తి, ఎంఎస్ రాజు, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

త్యాగాలు, పోరాటాలకు సిద్ధం కండి

- సిపిఐ శత వార్షికోత్సవ సభలో రామకృష్ణ పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ త్యాగాలు, పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. గుంటూరులో గురువారం జరిగిన సిపిఐ శతవార్షికోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత బిఆర్ స్టేడియం నుండి గాంధీ పార్క్ వరకు ప్రదర్శన నిర్వహించారు. నగర కార్యదర్శి కె.మల్యాది అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి స్వాతంత్ర్య సమరయోధులు అంటే గౌరవం లేదని, రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను సైతం అవమానిస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో దేశంలో సోషలిస్టు సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు సమాయత్తం కావాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు నాయకులపై కుట్రలు పన్ని జైలుకు పంపినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని గొంతెత్తిన పార్టీ సిపిఐ అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భూ పోరాటాలు పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు. నాటి పోరాటం, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. సభలో పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి తదితరులు ప్రసంగించారు.

గుంటూరులో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఐ నేతలు, కార్యకర్తలు

అల్ట్రాటెక్ చేతికి ఐసిఎల్

- జువారీపై కన్నేసిన అదాని గ్రూప్

ప్రజాశక్తి- ఎర్రగుంట్ల (కడప జిల్లా)

ఐసిఎల్ వద్ద వెలసిన అల్ట్రాటెక్ బోర్డు

ఇండియా సిమెంట్స్ (ఐసిఎల్) పరిశ్రమలను 55.49 శాతం వాటాతో ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం చేజిక్కించు కుంది. వైఎస్ఆర్ జిల్లాలోని ఎర్రగుంట్ల, చిలమకూరు, మిగతా విష్ణుపురం, మల్కాపూర్, దాల్వాయి, శంకరి, శంకర్ నగర్, బన్స్వారాలలో ఉన్న సిమెంట్ పరిశ్రమలతో పాటు చెన్నైలో ఉన్న గ్రైండింగ్ యూనిట్‌ను అల్ట్రాటెక్ చేజిక్కించుకుంది. యాజమాన్యం మార్పుతో ఉన్నతాధికారుల మార్పు జరగబోతున్నట్లు సమాచారం. గురువారం ఎక్కడికక్కడ పరిశ్రమలలోని సిబ్బందితో సమావేశాలు నిర్వహించారు. యాజమాన్యం మార్పు వలన జీతాలు పెరగవచ్చని చిరుద్యోగులు ఆశిస్తున్నారు. పాత బోర్డులను తొలగించి అల్ట్రాటెక్‌కు చెందిన కొత్త బోర్డులను ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నారు. వైఎస్ఆర్ జిల్లాలోని జువారి పరిశ్రమను అదాని సంస్థ చేజిక్కించుకోవాలని చూస్తోందని స్థానికులలో చర్చ జరుగుతోంది.

ఆటో నుంచి జారిపడి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-చీపురుపల్లి (విజయనగరం జిల్లా)

భార్గవసాయి (ఫైల్ ఫొటో)

ఆటో నుంచి జారిపడి విద్యార్థి మృతి చెందిన ఘటన విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మెట్టపల్లి సమీపంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన కథనం ప్రకారం.. చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామానికి చెందిన గురాన ఈశ్వరరావు, గౌరి దంపతుల కుమారుడు భార్గవసాయి (10) చీపురుపల్లిలోని ప్రయివేటు పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. భార్గవసాయి మెట్టపల్లి నుంచి పాఠశాలకు ఆటోలో గురువారం ఉదయం బయలుదేరారు. మెట్టపల్లి, అలజంగి మధ్య మలుపు వద్ద ప్రమాదవశాత్తూ ఆటో నుంచి విద్యార్థి జారిపడ్డాడు. అదే ఆటో చక్రం బాలుడి తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి సిహెచ్‌సికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ రమణ తెలిపారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయండి

- ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - మెళియాపుట్టి (శ్రీకాకుళం)

ప్రభుత్వ విద్యా రంగాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే ప్రధాన అజెండాగా జనవరి ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు కాకినాడలో నిర్వహించే యుటిఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ నెల 31 వరకు చేపట్టే మహాసభ ప్రచార యాత్రను శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టిలో ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. పాలకవర్గాల నిర్బంధాలు, కేసులు, అవరోధాలను అధిగమించి ఉపాధ్యాయులను పోరుబాట పట్టించి సమస్యల పరిష్కారంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవడం, రాజ్యాంగం లక్ష్యాలు, విలువలను కాపాడుకోవడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలని కోరారు. విద్యారంగం ప్రయివేటీకరణ కాకుండా ప్రతిఘటించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ జనవరి 5న సిఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర మహాసభ ప్రారంభం కాబోతున్నాయన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్‌తోపాటు పలు రాష్ట్రాలకు చెందిన విద్యారంగ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్ కుమార్, ఆర్.మోహనరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారయాత్రను ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు

మార్చిలోగా నిర్మాణాలు.. లేదంటే ఇళ్ల రద్దు

- నేటికీ ప్రారంభం కాని 3 లక్షల గృహాల పనులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్న కాలనీల పేరుతో గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా, నేటికీ మూడు లక్షల ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభమే కాలేదు. 2025 మార్చిలోగా లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను చేపట్టని పక్షంలో ఇంటి మంజూరు (హౌస్ శాంక్షన్) పత్రాన్ని రద్దు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎక్కువమంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టని జిల్లాల్లో ఎన్‌టిఆర్, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, విశాఖపట్నం ఉన్నాయి.

ఈ జిల్లాల్లో సుమారు 70వేలకు పైగా నిర్మాణాలు ప్రారంభం కాలేదు. మిగిలిన జిల్లాల్లో 2.30 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం పనులు ఒక్క అడుగు కూడా ముందుకుపడలేదు. ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.50లక్షలు ఇవ్వడంతోపాటు మరో రూ.35 వేలు పావలా వడ్డీకి బ్యాంకుల నుంచి రుణం అందజేస్తోంది. ప్రభుత్వం మంజూరు చేసే నిధులు పునాదులకు కూడా సరిపోవడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు కేటాయించిన స్థలం వద్దకు వెళ్లేందుకు రహదారి లేకపోవడం, సురక్షితమైన తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పన లేకపోవడంతో ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. పట్టణాలకు దూరంగా ఉండటం, రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల తాము పనులు చేసుకునేందుకు పట్టణాలకు వెళ్లిరావడం ఇబ్బందిగా ఉందని లబ్ధిదారులు చెబుతున్నారు. చిన్న ఇల్లు కట్టాలన్నా రూ.5 లక్షలుపైనే ఖర్చవుతుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా యూనిట్ ధరను పెంచకపోతే ఇల్లు కట్టుకోవడం సాధ్యమయ్యే పరిస్థితి లేదని వారు చెబుతున్నారు. ప్రభుత్వం యూనిట్ ధరను పెంచాలని ఇళ్లు మంజూరైనా నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నవ వధువు ఆత్మహత్య

- పరారీలో అత్త
- భర్త, మామ అరెస్ట్

ప్రజాశక్తి- సింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

అమూల్య (ఫైల్)

అత్తారింట వేధింపులు తాళలేక నవ వధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం, శానంపూడి గ్రామంలో గురువారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన తగరం అమూల్య (19)కు సింగరాయకొండ మండలం, శానంపూడి గ్రామానికి చెందిన తగరం గోపికృష్ణతో నవంబర్ 17న వివాహమైంది. ఓ రొయ్యల ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా గోపికృష్ణ పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి డ్యూటీ నుంచి వచ్చే సరికి ఇంటిలోని ఫ్యాన్‌కు విగతజీవిగా వేలాడుతూ అమూల్య కనిపించింది. కుమార్తె మృతి వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు హైదరాబాద్ నుంచి గురువారం ఉదయం శానంపూడికి వచ్చారు. అత్త ఆదిలక్ష్మి వేధింపుల వల్లే తమ కుమార్తె మృతి చెందారని అమూల్య తండ్రి పాలపర్తి చిరంజీవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నవంబర్ 17న వివాహం జరగగా డిసెంబర్ 25కు విగతజీవిగా ఉన్న కూతుర్ని చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. అత్త ఆదిలక్ష్మి పరారీలో ఉండగా.. అమూల్య భర్త గోపికృష్ణ, మామ కృపానందంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కందుకూరు ఆస్పత్రికి పోలీసులు తరలించారు.

బాలుడికి 'జికా వైరస్' నెగెటివ్

- ప్రజలు ఆందోళన చెందొద్దు: డిఎంఅండ్ఎచ్ఒ

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం, వెంకటరామాపురం గ్రామానికి చెందిన బాలుడు సుబ్బరాయుడుకు జికా వైరస్ నెగెటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఈ విషయాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి సుజాత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బాలుడు రక్తనమునాలను పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్‌కు పంపారు. పరీక్షించిన వైద్యులు నెగెటివ్‌గా నిర్ధారించారు. 'ఈ నెల 14న జ్వరంతో బాధపడుతూ నెల్లూరులోని నారాయణ వైద్యశాలలో సుబ్బరాయుడు చేరారు. బాలుడి శాంపిల్స్‌ను ముంబైలోని 'ఓజిలస్ ల్యాబ్' కు పంపగా జికా వైరస్ పాజిటివ్‌గా నిర్ధారిస్తూ 16న రిపోర్టు అందజేశారు. మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్ ఆస్పత్రిలో బాలుడిని చేర్చారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్, చెన్నై వారి ఆధ్వర్యంలోని స్టేట్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ వారు 19న బాలుడు, వారి తల్లిదండ్రుల శాంపిల్స్‌ను పరీక్షించగా నెగెటివ్‌గా నిర్ధారణ అయ్యింది. పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ వారు కూడా నెగెటివ్‌గా నిర్ధారించారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదు' అని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి పేర్కొన్నారు.

VISTAAR FINANCE
విస్తార్ ఫైనాన్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.59& 60-23, 22వ క్రాస్, 29వ మెయిన్, బిటిఎం లేఅవుట్ స్టేజ్-2, బెంగళూరు-560076. www.vistaarfinance.com
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.45-22-11/1, వార్డ్ నెం.26ఏ-41004ఎం, 1వ అంతస్తు, వీర బాబు బిల్డింగ్స్, తాడితోట సర్కిల్ దగ్గర, బ్రాడీపేట్, బైపాస్ రోడ్, రాజమండ్రి-533101, జిల్లా: తూర్పు గోదావరి

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9తో నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారుకు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని, సర్ఫేసి చట్టం,2002లోని సెక్షన్13(2) నోటీసును అనుసరించి సెక్యూరిటి ఇంట్రస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్)లోని రూల్8& 9తోచదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు మరియు సర్ఫేసిచట్టం, 2002 క్రింద విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకోబడినవి, ఇ-వేలం ద్వారా 30.01.2025న "ఎక్కడ ఏలా నాన్నది మరియు "అక్కడ అలాగే ప్రతిపాదికన" సెక్యూర్డు ఆసెట్స్ విక్రయించబడును. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net వద్ద కల్పించిన ఇ-వేలంప్లాం ద్వారా నిర్వహిస్తున్నాం.

క్ర. సం.	1. రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, తాకట్టుదారు పేరు, 2. ఖాతా నెంబరు	ఆస్తి వివరణ		రిజర్వు ధర	ఇ-వేలం తేదీ & సమయం
1.	1) శ్రీ శీలం శివ దుర్గా ప్రసాద్ 2) శ్రీమతి శీలం పోలవతి ఖాతా నెం. 0184SBML01161	తాపేశ్వరం గ్రామం, మండపేట సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా- 533 340 పరిధిలోని బ్లాక్ నెం.01, సర్వే నెం.లు 332 లోగల ఇంటి నెం.1-22 కలిగిన 106.17 చ.గ.ల విస్తీర్ణపు స్థిరాస్తికి సంబంధించిన మొత్తం భాగం. ఆర్‌సిసి బిల్డింగ్ పైన పేర్కొన్న సరిహద్దుల పరిధిలో 106.17 చ.గ.ల విస్తీర్ణంలో అన్ని సౌలభ్య హక్కులతో కూడిన స్థలం. తూర్పు: ఆకవేటి వీర వెంకట సత్య శివ కుమార్ స్థలం; దక్షిణం: సిమెంట్ రోడ్ 24.0 అ.లు; పడమర:ఆకవేటి గోవిందరాజుకు చెందిన స్థలం40.0అ.లు, ఉత్తరం: సిమెంట్ రోడ్ 24.8 అ.లు	ఏ) డిమాండ్ నోటీసు తేది బి) స్వాధీనత తేది సి) డిమాండ్ నోటీసు ప్రకారం బాకీపడిన బకాయిలు	ధరావత్తు (ఈఎండి) / బిడ్ పెంపు మొత్తం	ఈఎండి సమర్పణ చివరి తేదీ / ఆస్తి తనిఖీ తేదీ & సమయం
			ఏ) డిమాండ్ నోటీసు తేది: 18.01.2024 బి) లాంఛనప్రాయ స్వాధీనత తేది: 15.04.2024 సి) డిమాండ్ నోటీసు ప్రకారం బాకీపడిన బకాయిలు రూ.23,22,054.59 డి) స్వాధీనత : భౌతికంగా	రిజర్వు ధర: రూ.22,00,000/- / ధరావత్తు (ఈఎండి): రూ.2,20,000/- / బిడ్‌పెంపుదల మొత్తం: రూ.5,000/-	ఇ-వేలం తేదీ మరియు సమయం 30.01.2025 ఉ. 11:30 నుండి మ.12:30 వరకు (అపరిమిత పొడిగింపుతో 5 నిమిషాల చొప్పున) / కైవైసితో ఈఎండి సమర్పణ చివరి తేదీ: 29.01.2025న సా.5:00 వరకు / తనిఖీ తేదీ మరియు సమయాలు: 07.01.2025న సా.11.00 గం.ల నుండి సా.4.00గం.ల మధ్య

1) ఆసక్తిగల పాల్గొనేవారు /బిడ్డర్లందరూ వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం https://sarfaesi.auctiontiger.net & www.vistaarfinance.com వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించబడ్డారు. ఇ-వేలంలో, కాబోయే బిడ్డర్లు వీరిని సంప్రదించవచ్చు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, శ్రీ రామ్ శర్మ, సంప్రదింపు నెంబర్: 8000023297/ 079-618136803. ఇమెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net, support@auctiontiger.net 2) నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి ఇ-వేలంలో పాల్గొనడానికి https://sarfaesi.auctiontiger.net & www.vistaarfinance.com ని సందర్శించండి. 3) రుణభారాలు: అధీకృత అధికారికి తెలిసినంత వరకు అటువంటి సమాచారం ఏదీ తెలియదు. బిడ్డర్లు తమ స్వంత శ్రద్ధ వహించాలని అభ్యర్థించారు. 4) విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈఎండి రెమిటెన్స్‌ను ఖాతా నెం.915030002126946, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, IFSC కోడ్: UTIB0001541 వారికి డిపాజిట్ చేయాలి. 5) మరిన్ని వివరాలు మరియు సందేహాలు, ఆస్తి తనిఖీ కోసం, దయచేసి విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంబంధిత అధికారిని సంప్రదించండి, శ్రీ. రమేష్ కె.-మొబైల్-9573338575.

సెక్యూరిటి ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్-2002లోని రూల్ 8(6)& 9(1) ప్రకారం రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు(లు)/హామీదారులకు ఈ నోటీసును 30 రోజుల